www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 5 జనవరి 2024

సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాలలో పని చేస్తున్నటువంటి ఆచార్యులకు ఎస్వీ యూనివర్సిటీలో అంబేద్కర్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 193 వ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే అవార్డును ప్రదానం చేశారు. విసి ప్రొఫెసర్ భారతి, ఎస్ వి యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హుస్సేన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలను సత్కరించి ప్రశంసా పత్రంతో అభినందించారు. అవార్డు గ్రహీతలు ప్రొఫెసర్ భారతి (ఆంగ్ల విభాగం), ప్రొఫెసర్ కాత్యాయని (బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం), ప్రొఫెసర్ టి సీతా కుమారి లా డిపార్ట్మెంట్, ప్రొఫెసర్ విజయ కుమారి సెరికల్చర్ డిపార్ట్మెంట్, ప్రొఫెసర్ ఎం అరుణ హోమ్ సైన్స్ డిపార్ట్మెంట్, ప్రొఫెసర్ జోత్స్న బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ ,ప్రొఫెసర్ విద్యావతి ఫార్మసీ డిపార్ట్మెంట్ వారు ఉన్నారు.

నేడు డయల్ యువర్ ఈవో

ప్రజాశక్తి -తిరుమల

డయల్ యువర్ ఈవో కార్యక్రమం జనవరి 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

నేడు, రేపు కళ్యాణి డ్యాం నీటికి అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

తిరుపతికి నీటి సరఫరా చేయు కళ్యాణి డ్యాం పైప్ లైన్ మెయింటెనెన్సులో భాగంగా శ్రీనివాస మంగాపురం రైల్వే క్రాసింగ్ నందు కొత్తగా వేసిన గ్రావిటీ పైప్ లైన్ కు ఇంటర్ కనెక్షన్ చేయు పనిని చేపట్టునున్నందున నగరంలో 25, 28, 32, 36, 30, 34, 35, 36, 38, 27, 28, 32, 21 వార్డుల్లో 5, 6 తేదీల్లో (శుక్రవారం, శనివారం) మంచి నీటి సరఫరాకు అంతరాయం కలుగునని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అత్యవసరమయిన వార్డు లలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ట్యాంకర్ కొరకు డిఈఈలు శ్రావణి - 9849906680 (వార్డు నెం. 34,35,36,38), మహేష్ - 9949095227, రాజు - 9849983061 (వార్డు నెం. 27,28,28, తేజేస్వని - 9618888019 (వార్డు నెం. 25,28,32,36, 30) సంప్రదించాలని తెలియజేసారు.

ముమ్మరంగా హౌసింగ్ జియో ట్యాగింగ్ మేళా

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా తిరుపతి నగర పరిధిలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్టేజ్ అప్డేషన్ జియో ట్యాగింగ్ ప్రత్యేక మేళా అధికారుల బస్సులను గురువారం తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాల మేరకు గహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. గత సంవత్సరంలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారులకు చిందేపల్లి,కొత్తపల్లి, కల్లూరు, జి పాలెం, సూరప్ప కాసం లేఔట్లలో ఇంటి నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులకు మెగా అప్డేషన్ జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

12, 13 తేదీల్లో ఎస్‌టియు వజ్రోత్సవాలు

తిరుపతి టౌన్ : ఈనెల 12, 13 తేదీల్లో కర్నూల్లో ఎస్టీయూ వజ్రోత్సవాలు జరగనున్నాయి. గోడపత్రికలు జిల్లా విద్యా శాఖాధికారి, డా.వి. శేఖర్ ఆవిష్కరించినట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు గురువారం తిరుపతి జిల్లా విద్యా శాఖాధికారి డా.వి. శేఖర్‌ను కలిసి ఎస్టియు వజ్రోత్సవ సంబరాలకు ఆహ్వానం పలికారు. 12,13 తేదీలలో కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో వజ్రోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

సూళ్లూరుపేటలో పోలీసులను ఉసిగొల్పిన అధికారులు

తమ పొట్ట కొట్టొద్దని గూడూరులో పోటీ కార్మికులను వేడుకుంటున్న మున్సిపల్‌కార్మికులు

పోటీ కార్మికులతో పేట్రేగిన వైసిపి

మున్సిపల్ కార్మికులు × పోలీసులు

అడుగడుగునా ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలు

ఐదుగురు సిఐటియు నాయకులపై బైండోవర్ కేసులు

కార్మికులు, పాలకులు, పోలీసుల మధ్య తోపులాట

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్రంలో సాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెను దెబ్బతీసేందుకు, కార్మికుల ఆత్మస్థయిర్యాన్ని బలహీనపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధానికి పాల్పడుతోందని, పోటీ కార్మికులను ప్రయోగిస్తోందని, ఈ వైఖరిని విడనాడకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హెచ్చరించారు. తిరుపతి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో అధికార పార్టీ నాయకులు, పోలీసుల ద్వారా అత్యంత బలహీనులైన మున్సిపల్ వర్కర్లపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కార్మికులను, సిఐటియు నేతలను పోలీస్ స్టేషన్ కు పిలిచి బైండోవర్ కేసులు పెట్టడం దారుణమని విమర్శించారు. సూళ్లూరుపేట మున్సిపల్ పరిధిలో సిఐటియు నేత 75 సంవత్సరాల వయసున్న పద్మనాభయ్య ను, మున్సిపల్ కార్మిక నేతలు లక్ష్మయ్య, రియాజ్, శేఖర్, చెంగమ్మ లను అరెస్టు చేసి, బైండోవర్ కేసులతో ఎమ్మార్వో వద్ద ప్రవేశపెట్టారని ఇది అమానవీయమని విమర్శించారు. గూడూరు పట్టణంలో దీక్ష శిబిరంలో కార్మికులు హ్యాండ్ మైకు వినియోగించడానికి వీలులేదని, రేపటి నుంచి సమ్మె నిలిపివేయాలని డిఎస్‌పి వత్తిడి చేయడం సమంజసం కాదనిఅన్నారు. సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరు తదితర మున్సిపాలిటీలలో పోటీ కార్మికులను తీసుకువచ్చి కార్మికుల మధ్య అధికార పార్టీ నాయకులు ఘర్షణలు ప్రేరేపిస్తున్నారని, దీనిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అధికార పార్టీ నాయకుల వ్యవహారశైలి సమంజసం కాదన్నారు. నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ దీపిక, ఆమె తండ్రి భీమయ్యలు పోటీ వర్కర్లను తీసుకు వచ్చి వైసిపి రౌడీలకు తాగించి... కార్మికులపై దౌర్జన్యం చేయించారని ఆరోపించారు. కార్మికులపై దాడికి పాల్పడిన వైసిపి నేతపై పోలీసు కేసును పెట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం... ప్రజల యొక్క ఆరోగ్యాన్ని పరిశుభ్రతను దష్టిలో పెట్టుకొని మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి స్పందించాలని, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, వైసిపి నాయకులు సమస్య పరిష్కారానికి తోడ్పడాల్సింది... పోయి పోటా పోటీగా పారిశుద్ధ్య కార్మికుల పనిని తామే చేస్తున్నట్టుగా ఫోటోలకు ఫోజులిస్తూ.. రోడ్లలో పారకలు, పారలు చేతబట్టి నాటకాలు ఆడుతున్నారని, దీనివల్ల పారిశుద్ధ్య కార్మికులకు జరిగే మేలు ఏమిటని ప్రశ్నించారు? పారిశుద్ధ్య కార్మికుల్లో అత్యధికలు దళితులు, గిరిజనులు, మహిళలు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకులు కార్మికుల కడుపు కొట్టే చర్యలు మానుకొని సమస్య పరిష్కారానికి, న్యాయమైన డిమాండ్ల అమలుకు ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి-సూళ్లూరుపేట, యంత్రాంగం

పారిశుధ్య కార్మికుల సమ్మె సూళ్లూరుపేటలో రోజురోజుకూ ఉధృతమవుతోంది.. సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు, అధికారులు పోటీ కార్మికులను రంగంలోకి దింపి రెచ్చగొట్టే పనులు చేస్తుండడంతో గురువారం మున్సిపల్ కార్మికులు, పోలీసుల మధ్య వాగ్వివాదం నెలకొంది. బజారువీధిలో పేరుకుపోయిన చెత్తను ఎంపిపి అల్లూరు అనీల్‌రెడ్డి, కమిషనర్ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో వైస్‌ఛైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు కలిసి పోలీసు బలగాలతో తొలగించే కార్యక్రమం చేపట్టారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్మికులు శిబిరం నుంచి వచ్చి 'మా సమస్యలు పరిష్కరించకుండా, మా పొట్ట కొట్టే చర్యలు చేపట్టొద్దు' అంటూ వారిని అడ్డుకున్నారు. పోటీ కార్మికులతో తమకు అన్యాయం చేయదొద్దని వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో అధికారులు, వైసిపిప్రజాప్రతినిధులు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు జులుం ప్రదర్శించి సిఐటియు కార్యదర్శి కె.లక్ష్మయ్య, నాయకులు బి.పద్మనాభయ్య, రియాజ్, మున్సిపల్ నాయకులు శేఖర్, చంగమ్మలను బలవంతగా పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. వీరిని బైండోవర్ చేసి అనంతరం విడిచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు రమణయ్య, నాయకులు కే.సాంబశివయ్య, బి.పద్మనాభయ,చంద్రశేఖర్, సిహెచ్.సుధాకర్ రావు, పి. మనోహరం, సుంకర అల్లేయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

- వెంకటగిరిలో.. సిఐటియు నాయకులు వడ్డిపల్లి చెంగయ్య, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు టి.సుబ్బయ్య, ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమ్మె విచ్ఛిన్నం చేయడం మానుకుని మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.
- గూడూరు టౌన్‌లో పోటీ కార్మికులను పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు. కార్మికులకు తెలియకుండా ప్రైవేట్ కార్మికులు వచ్చి ఎంఎల్‌ఎ నివాస ప్రాంతమైన సొసైటీలో పనులు చేస్తుండగా మున్సిపల్ కార్మికులకు విషయం తెలిసి పరుగున వెళ్లి పోటీ కార్మికులను అడ్డుకున్నారు. 'మా పొట్ట కొట్టేందుకు వచ్చారా? అని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పది రోజులుగా సమ్మె చేస్తున్నామని, దయచేసి కార్మికుల బాధను అర్థం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ కార్మికులను తెచ్చిన వారే పనులు ఆపేసి వెళ్లిపోండి అని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. నాయకులు మాట్లాడుతూ గూడూరు ఎంఎల్‌ఎ అనుచరులు, సచివాలయ సిబ్బంది ప్రైవేట్ కార్మికులను తీసుకొచ్చి కార్మికుల కడుపు కొట్టే చర్యలకు పాల్పడటం శోచనీయమన్నారు. పస్తులతో కుటుంబాలను సైతం పక్కన పెట్టి సమ్మె చేస్తుంటే కార్మికులను రెచ్చగొట్టేలా చేయడం మంచిది కాదన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎంఎల్‌ఎకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లగా, అందుబాటులో లేకపోవడంతో సిబ్బందికి వినతిపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.సురేష్, బివి రమణయ్య, రమేష్, దారా కోటేశ్వరరావు, రాఘవయ్య, మణి, సీనయ్య, మణెమ్మ, ధనమ్మ, పూర్ణ, పెంచలమ్మ పాల్గొన్నారు.
- నాయుడుపేటలో బుధవారం రాత్రి పోటీ కార్మికులు వీధులను శుభ్రం చేస్తున్నారని సమాచారం తెలియడంతో మున్సిపల్ కార్మికులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వైసిపి కిరాయి గూండాలు దాడికి పాల్పడ్డారు. సిఐటియు, జెవికెఎస్ నేతలు శివకవి ముకుంద, గోపాలయ్య మాట్లాడుతూ కార్మికుల పొట్టగొట్టేచర్యలకు పాల్పడటమే కాకుండా, అడ్డుకున్నందుకు గూండాలతో దాడులు చేయడం తగదన్నారు. కార్మికులపై దాడులు జరిగితే తీవ్ర పరిణామాలు చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. పట్టణ పరిధిలో గుంతలు తీయడానికి పాలకపక్షం, మున్సిపల్ అధికారులు లక్షల రూపాయలు తిన్నారని ధ్వజమెత్తారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్సుగా నాయుడుపేట మున్సిపాలిటీనిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చాపల వెంకటేశ్వర్లు, నెలవల మస్తానయ్య, కర్ర లచ్చుమ్మ, తేజ, మధు పాల్గొన్నారు.

చింతామోహన్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ

షర్మిల రాక కాంగ్రెస్‌కు బలం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

వైఎస్‌ఆర్ టీపీని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో పార్టీ అధినాయకురాలు వైఎస్ షర్మిల విలీనం చేయడంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ వ్యాఖ్యానించారు. గురువారం తిరుపతిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలసి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వగలిగిన సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజాదరణ పెరుగుతోందని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి దేశ ప్రజలకు న్యాయం చేస్తుందని చింతామోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యార్లపల్లి గోపి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మించల తేజోవతి, శారద యాదవ్, మునిశోభ, పూతలపట్టు ప్రభాకర్, షేక్ జావేద్, వెంకటేష్ పాల్గొన్నారు. షర్మిల రాకను స్వాగతిస్తున్నామని పిసిసి కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు హర్షం ప్రకటించారు. గురువారం అలిపిరి వద్ద కాంగ్రెస్ పార్టీ 2024లో ప్రజాదరణ పొంది అధికార పగ్గాలుచేపట్టాలని తిరుమల శ్రీవారికి టెంకాయలు కొట్టారు.

తిరుపతి అభివృద్ధి చూసి ప్రజల్లో సంతోషం : భూమన

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి నగరం దినదినాభివృద్ధి చెందుతుంటె నగర ప్రజలు సంతోషిస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే, టీటీడి చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో నాలుగు ప్రాంతాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను, సుందరీకరణ పనులను గురువారం భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఎఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి నగరం మరింత అభివృద్ధి సాదించాలనే తపనతో ప్రజా ప్రతినిధులుగా తామంతా అధికారుల సహకారంతో పని చేస్తున్నామన్నారు. గడిచిన రెండు సంవత్సరాల ముందు తిరుపతి ఎలా ఉంది, నేడు ఎలా వుందో అందరూ పరిశీలించాలన్నారు. గురువారం నారాయణపురం ప్రారంభం వద్ద 40 లక్షలతో నిర్మించిన ఐలాండ్ సుందరీకరణ పనులను, 33 లక్షలతో రాళ్ళపల్లి అనంత కష్ణ శర్మ కూడలి వద్ద నిర్మించిన సూర్య నమస్కారముల ప్రతిమలను, సుందరీకరణ పనులను, శ్రీనిధి రెసిడెన్సీ వద్ద 63.45 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డులు, మురికి కాలువలను అదేవిధంగా 40 లక్షలతో శ్రీనగర్ కాలనీ వద్ద నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. వార్డుల కార్పొరేటర్లు తమ్ముడు గణేష్, ఈశ్వరీ, సునీత, అనీష్ రాయల్, బోకం అనీల్ పాల్గొన్నారు.

వేతనం పెంచితేనే విధుల్లోకి..!

• శిబిరాల్లో జీవో కాపీలు దగ్ధం • 24వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె • పుత్తూరులో వెంకటేష్ గృహనిర్బంధం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

'రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన చీకటి జీవోలకు అదరం... బెదరం' అని అంగన్‌వాడీలు హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకుండా తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని మండిపడ్డారు. కలెక్టర్ల ద్వారా సిడిపిఒలు ఇచ్చిన జీవో కాపీలను అంగన్‌వాడీ శిబిరాల వద్ద దహనం చేశారు. అంగన్‌వాడీల సమ్మె గురువారానికి 24వ రోజుకు చేరుకుంది. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, అంగన్‌వాడి నగర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజమ్మ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించినా పరిష్కరించకపోవడం వల్లే సమ్మెలోకి వెళ్లామన్నారు. 24 రోజులుగా సమ్మెచేస్తుంటే నాలుగైదుసార్లు చర్చలకు పిలిపించి సామరస్యంగా పరిష్కరించకుండా, బెదిరింపులకు పూనుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రధాన డిమాండ్లను పక్కన పెట్టి, చిన్న చిన్న డిమాండ్లను పరిష్కరించడం కంటితుడుపు చర్యన్నారు. తమ ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరిస్తే మరుసటిరోజు నుండే అంగన్‌వాడీలు అందరూ సంతోషంగా విధుల్లోకి వెళతారని, లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాన్ని ఏ స్థాయికైనా తీసుకెళతామని, ప్రాణత్యాగానికి సైతం లెక్కచేయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.బుజ్జి, తంజావూరు మురళి, వాసు, అంగన్‌వాడీలు జయప్రభ, సుజిత, వరలక్ష్మి, ఎల్లమ్మ, గీత, శాంతి, గంగాదేవి, సుశీల, గోమతి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

- పుత్తూరులో సమ్మె విరమించాలని సిడిపిఒ పద్మజ స్వయంగా శిబిరం వద్దకు వచ్చి ఇచ్చిన నోటీసులను దహనం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, నాయకులు ఆర్.వెంకటేష్ సిడిపిఒ నోటీసులను తిరస్కరించారు. ఈ సందర్భంగా కొంతసేపు వాగ్వాదం జరిగింది. సిడిపిఒ ఎదుటే నోటీసులను అంగన్‌వాడీలు దహనం చేశారు. తమ డిమాండ్లను మంత్రి రోజా, సిఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జీతాలు పెంచే వరకూ, సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రాడ్యుటీ అమలయ్యే వరకూ సమ్మె ఆపేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, అంగన్‌వాడీలు మునికుమారి, కృష్ణవేణి, విజయకుమారి, ధనమ్మ, రాధ, పద్మజ తదితరులు పాల్గొన్నారు. పుత్తూరులో మంత్రి ఆర్‌కె రోజా పర్యటన నేపథ్యంలో సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్‌ను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు. ప్రజాస్వామ్య దేశంలో పోరాటం చేసే హక్కు లేకుండా చేయడం దురదృష్టకరమన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు.
- నాయుడుపేటలో వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రభుత్వానికి పట్టిన దెయ్యాన్ని వదిలిస్తామంటూ వేపమండలతో పూనకం వచ్చినట్లుగా నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు శివకవి ముకుంద, అంగన్‌వాడీలు సంధ్య, నాగమ్మ, చంగమ్మ, మేరి, ప్రమీల, వి.శ్యామలమ్మ, కళావతి పాల్గొన్నారు.
- వెంకటగిరిలో సిఐటియు నాయకులు వడ్డిపల్లి చెంగయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎ.మంజుల, జ్యోతి, ఉమ, సుభాషిణి, ప్రియ ఆధ్వర్యంలో సమ్మె 24వ రోజూ కొనసాగింది. వేతనాలు పెంచకపోతే ఏం తిని బతకాలని ప్రశ్నించారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి జీతాలు పెంచాలని డిమాండ్‌చేశారు.
- రేణిగుంట మంచినీళ్లగుంట పాత ఎంఆర్‌ఒ ఆఫీసు వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సంఘీభావం ప్రకటించారు. ప్రతిరోజూ పది మంది రిలే నిరాహారదీక్ష చేయడాన్ని అభినందించారు. ధనమ్మ, భాగ్యలక్ష్మి, అంబిక, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.
- సూళ్లూరుపేట, కోట, పిచ్చాటూరులోనూ అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది.

మంత్రి రోజా వస్తున్నారని సిఐటియు నేత వెంకటేష్ గృహ నిర్బంధంలో..

తిరుపతిలో చీకటి జీవోలు దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలు

రేణిగుంటలో ప్రసంగిస్తున్న వందవాసి నాగరాజు

కైలాసనాథ ఆలయ హుండీ ఆదాయం రూ.లక్ష

హుండీ లెక్కిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-నారాయణవనం: కైలాసనాథ ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఆలయంలో చేపట్టారు. భక్తుల నుంచి కానుకల ద్వారా వచ్చిన హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.99196 వచ్చినట్లు చిత్తూరు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ కృష్ణానాయక్ తెలిపారు. పాలకమండలి ఛైర్మన్ సుబ్రమణ్యం యాదవ్, వీఆర్వో శ్రీనివాసులు, ఉపసర్పంచ్ మురళి, అర్చకులు మహేంద్రశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈవో

ప్రజాశక్తి-దొరవారిసత్రం: మండలంలోని ఎన్ఎం అగ్రహారం, దొరవారిసత్రం ప్రాథమిక పాఠశాలను ఎంఈవో కృష్ణయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోధనా శైలిని పరిశీలించారు. పాఠశాలలో రికార్డులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర

విజయవంతం చేయండి: నేదురుమల్లి

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరిలో ఈ నెల 5న నిర్వహించబోయే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ విజయ్ సాయిరెడ్డి, డిప్యూటి సీఎం నారాయణస్వామి హాజరవుతారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-నారాయణవనం: మండలంలోని సముదాయం గ్రామంలో రైతుభరోసా కేంద్రంలో అధికారులు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్టేట్ రిసోర్స్ పర్సన్ సురేందర్‌రెడ్డి ప్రకృతి వ్యవసాయంపై రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం, సర్పంచ్ సుబ్రహ్మణ్యంరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ హేమచంద్రారెడ్డి, సురేష్, మురళి, నీలమ్మ, సుహాసిని, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ఒలింపియాడ్‌లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జాతీయ స్థాయిలో జరిగిన ఐఎన్టిఎస్ఓ ఒలింపియాడ్ పరీక్షలలో జయరామారావు వీధిలో ఉన్న శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 290మంది విద్యార్థులు పాల్గొనగా అందరూ గెలుపొంది రెండవ లెవెల్‌కు అర్హత సాధించారని పాఠశాల ఏజీఎం సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

'లక్ష్యాలను అధిగమించాలి'

ప్రజాశక్తి-దొరవారిసత్రం: నిర్దేశించిన లక్ష్యాలను ఆశాకార్యకర్తలు అధిగమించాలని వైద్యాధికారి ఎం.చంద్రకళ ఆదేశించారు. గురువారం దొరవారిసత్రం పీహెచ్‌సీలో ఆశ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ పలు సూచనలు చేశారు. చేసే ప్రతి పని రికార్డులతో పాటు ఆన్లైన్లో కూడా నమోదై ఉండాలని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

టీడీపీ అధికారంతోనే ప్రజలకు మేలు : గాలి భాను

ఇంటింటి ప్రచారంలో గాలి భాను

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారం చేపడితేనే ప్రజలందరికీ మేలు జరుగుతుందని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని నేసనూరు పంచాయతీ గట్టువడ్డి ఇండ్లు గ్రామంలో 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, కరుణయాదవ్, ఈశ్వర్‌యాదవ్, పాండురంగయ్య, శివ, గజపతి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిరూరల్: మండలంలోని పారవోలు హరిజనవాడలో టీడీపీ నాయకులు 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ టీడీపీ మండల అధ్యక్షులు తోట రామచంద్రయ్య, గ్రామ యువత ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి టీడీపీని గెలిపించాలని కోరారు. తుమ్మల భగవాన్ దాసు, కలపాటి కృష్ణయ్య, దండోలు వెంకటసుబ్బయ్య, నాని, శ్రీహరి, పుల్లయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ

భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నాగలాపురం: నాగలాపురం మేజర్ పంచాయతీలో బజారి వీధిలో పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎమ్మెల్యే ఆదిమూలం గురువారం భూమి పూజ చేశారు. గత 30సంవత్సరాలుగా పాడుబడిన గ్రామ చావడిని తొలగించి మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధా చిన్నదొరై చొరవతో పంచాయతీ కాంప్లెక్స్ నిర్మాణానికి పంచాయతీలో ఆమోదించి కాంప్లెక్స్ కట్టడానికి చర్యలు చేపట్టారు. ఈ కాంప్లెక్స్ నిర్మాణంలో 9గదులను ఏర్పాటు చేసి పంచాయతీ వేలం ద్వారా వ్యాపారస్తులకు గదులను సమకూరుస్తామని సర్పంచ్ తెలిపారు. అనంతరం మండల కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమ సభలో అర్హులైన వారికి ఎమ్మెల్యే పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పిఎంకె బాబు, వైసీపీ కన్వీనర్ అపరంజిరాజు, ఎంపీపీ సింధు శ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్‌కుమార్, సర్పంచ్ సుధా చిన్నదొరై, వైస్ సర్పంచి సునీత, సచివాలయ కన్వీనర్ మోహన్ మొదలి, టియుసి ఛైర్మన్ ఎస్.ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'సిద్ధార్థ' ఛైర్మన్ జన్మదినం

జన్మదిన వేడుకల్లో కళాశాల ఛైర్మన్

ప్రజాశక్తి-నారాయణవనం: మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఆ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ కొండూరు అశోక్‌రాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేశారు. పలువురికి స్వీట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అశోక్‌రాజు మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థుల నడుమ జన్మదినం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, ఆటపోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకొని విద్యార్థులు అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వాతావరణంతో సంక్రాంతి సందడి చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుప్రజరాజు, ప్రిన్సిపాల్ చంద్రలేఖరెడ్డి, జనార్దన్‌రాజు, రమేష్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్లో

మౌలిక సదుపాయాలు కల్పించాలి : టిఎన్ఎస్ఎఫ్, జనసేన

హాస్టల్ పరిశీలిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

ప్రజాశక్తి-క్యాంపస్: బీసీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని టిఎన్ఎస్ఎఫ్, జనసేన విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తిరుపతిలోని ఎంఆర్‌పల్లిలో బీసీ హాస్టల్‌ను టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్‌రాయల్ పరిశీలించారు. హాస్టల్లో విద్యార్థి సమస్యలు అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో హాస్టల్ సమస్యలను పరిశీలిస్తామని టిఎన్ఎస్ఎఫ్, జనసేన విద్యార్థి విభాగం నాయకులు హామీ ఇచ్చారు. వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీ సంక్షేమ హాస్టళ్లకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేవి అన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జనసేన విద్యార్థి విభాగం బాటసారి, టిఎన్ఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులు కోబాకు లక్ష్మణ్, మధు, అభి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా వలసలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని కొండమిట్టకు చెందిన 150 మంది వైసీపీ కార్యకర్తలు గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. 23వ వార్డు కొండమిట్టలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి సమక్షంలో వారంతా టిడిపి కండువాలు కప్పుకోవడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలనీ, జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. విజయ్‌కుమార్ నాయుడు, దుర్గాప్రసాద్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుధీర్‌రెడ్డి

హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదే : రోజా

పింఛన్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌లు పెంచి హామీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. గురువారం పుత్తూరు మున్సిపల్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో లబ్ధిదారులకు పెంచిన రూ.3వేల పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులందరికీ పూర్తి పారదర్శకంగా పింఛన్‌లు వర్తింపజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో తిరుపతి పిడి ఏడి జ్యోతి, వెలుగు ఏపిఎం సుబ్బారెడ్డి, కమిషనర్ కె.ఎల్.ఎం.ఎన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు జయప్రకాష్, శంకర్, కౌన్సిలర్లు వనిత, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌లు రూ.వెయ్యి పెంచారని ఎమ్మెల్యే వరప్రసాదరావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ ఛైర్మన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు. గూడూరు రెండో పట్టన పరిధిలోని వీరారెడ్డిపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వరప్రసాద్, దేవసేనమ్మ హాజరైయ్యారు. లబ్ధిదారులకు పింఛన్లు వారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు కోడూరు మీరారెడ్డి, రాఘవరెడ్డి, సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

బిసిల అభ్యున్నతికి

జగనన్న కృషి మరువలేనిది : మంత్రి చెల్లుబోయిన

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి

ప్రజాశక్తి-రేణిగుంట: బీసీల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్‌కృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీల వ్యతిరేకి నారా చంద్రబాబునాయుడు అని విమర్శించారు. నీచ రాజకీయాలు చేయడం కులాల మధ్య కుంపటి పెట్టడం కుటుంబాల మధ్య చిచ్చు పెట్టడం చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి చాటిచెప్పేలా ఎన్‌టీఆర్ టీడీపీని స్థాపించారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేస్తే ఇక్కడ చంద్రబాబు సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సబబు అన్నారు. బీసీల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నేటికీ బీసీలను అడ్డం పెట్టుకొని కుల రాజకీయం చేయడం ఒక్క చంద్రబాబుకే చెల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలలో వైసిపి ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

క్రీడాకారులకు సత్కారం


క్రీడాకారులను సత్కరిస్తున్న యలమంచిలి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: జాతీయ స్థాయి క్రీడాకారులను జిల్లా ప్రాధికార సంస్థ, తిరుపతి జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గురువారం శ్రీనివాస క్రీడా సముదాయంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు యలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్, జిల్లా క్రీడాధికారి సయ్యద్‌సాహెబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన జాతీయ పోటీల్లో రాగుల హితేష్ ఢిల్లీలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీలలో మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించగా, కె.శోభ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో జరిగిన సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మన రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారన్నారు. భవిష్యత్తులో హితేష్, శోభ జాతీయ పోటీలలో మరింత రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మన జిల్లాలో జాతీయ స్థాయి క్రీడాకారులకు ఎటువంటి సహాయసహకారాలు అందించడానికైనా జిల్లా ఒలింపిక్ సంఘం ఎప్పుడూ ముందుంటు ందన్నారు. సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ తిరుపతిలో అన్ని రకాల క్రీడలకు కావాల్సిన సదుపాయాలు ఉన్నాయని, వాటిని తిరుపతి వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హితేష్, శోభ జాతీయ పోటీలలో పాల్గొనడం చాలా సంతో షంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్విమ్మింగ్ శిక్ష కులు ఆది, బాక్సింగ్ శిక్షకులు కైలాష్, విజయ మోహన్‌రెడ్డి, ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహర్షి మహేష్ వర్సిటీతో ఆదిశంకర కళాశాల ఒప్పందం

ఒప్పందం కుదుర్చుకుంటున్న కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన సుమారు 2650 మంది విద్యార్థులు, 250 మంది భోదన, భోదనేతర సిబ్బంది హైదరాబాద్‌లోని కన్హా శాంతివనంలో జరుగుతున్న 10000 ఫర్ వరల్డ్ పీస్‌లో భాగంగా హాజరై ట్రాన్ససెండెంటల్ మెడిటేషన్‌లోని అత్యున్నత క్రియ అయిన యోగిక్ ఫ్లైయింగ్‌ను డిసెంబర్ 29 నుంచి జనవరి12 వరకు ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిశంకర గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య, మహర్షి మహేష్ యోగి యూనివర్సిటీకి చెందిన డాక్టర్ రాజా లూయిస్, బ్రియన్ జెలెవీనా 10 సంవత్సరములకు మెమోరాండం అఫ్ అండర్స్టాండింగ్ కుదుర్చుకున్నారు. దీనిలో భాగంగా ఆదిశంకరలో సైబర్ సెక్యూరిటీ లేబరేటరీని, పెర్మనెంట్ పండాల్‌ను మహారాజాజి విద్యార్థిని విద్యార్థులకు శాంక్షన్ చేశారు. కార్యక్రమంలో ఆదిశంకర గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మోహన్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎం.రాజయ్య, ప్రిన్సిపల్ ధనుంజాయ్, ప్రొఫెసర్ జె.సురేష్, ప్రొఫెసర్ వేణుమాధవ్, సిబ్బంది పాల్గొన్నారు.

7 నుంచి ఆండాళ్ నీరాటోత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ ఆండాళ్ నీరాటోత్సవాలు ఈ నెల 7 నుండి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా 5న శుక్రవారం శ్రీ గోవిందరాజస్వామివారు రామచంద్రకట్టపైకి వేంచేపు చేస్తారు. ఆండాళ్ అమ్మవారి నీరాటోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు స్వామివారు ముందుగా ఊరేగింపుగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగనుంది. 7 నుండి 13వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారు ఊరేగింపుగా బయల్దేరి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయ మాడ వీధులు, చిన్నబజారు వీధి, శ్రీకోదండరామాలయం మాడ వీధుల గుండా రామచంద్ర కట్టపై గల నీరాడ మండపానికి చేరుకుంటారు. అక్కడ అమ్మవారికి అభిషేకం, ఆస్థానం చేపడతారు. ఆండాళ్ అమ్మవారు స్వామివారి కోసం చేసిన తపస్సుకు ప్రతీకగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం వరకు అమ్మవారు అక్కడే ఉండి భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం శ్రీ ఆండాళ్ అమ్మవారు శ్రీ కోదండరామాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఊరేగింపుగా తిరిగి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి చేరుకుంటారు. ఈ విధంగా ఏడు రోజుల పాటు ఈ ఉత్సవం సాగుతుంది.

క్రైం కార్నర్

కారు ప్రమాదం.. ఇద్దరికి గాయాలు

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

ప్రజాశక్తి-దొరవారిసత్రం: మండలంలోని నెమలిమిట్ట అగ్రహారం సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం వేకువజామున జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలైయ్యారు. వివరాలు.. చెన్నైకి చెందిన సురేష్‌కుమార్ సొంత పనులపై హైదరాబాద్‌కు వెళ్లి డ్రైవర్‌తో కలిసి తిరిగి వస్తుండగా ముందు వెళుతున్న భారీ వాహనాన్ని ఢీకొన్నారు. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జైంది. డ్రైవర్ సుబ్రమణ్యంతో పాటు సురేష్‌కుమార్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు 108ద్వారా సూళూరుపేట ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి చెన్నైకి తరలించినట్లు సమాచారం. ఎస్ఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

వెంకటరమణ మృతదేహం

ప్రజాశక్తి-రేణిగుంట: పట్టణంలోని పాంచాలీ నగర్‌కు చెందిన వెంకటరమణ(32) గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన వెంకటరమణ, నాగజ్యోతి దంపతులు గత రెండు సంవత్సరాలుగా రేణిగుంట పాంచాలినగర్‌లో కాపురం ఉంటున్నారు. వీరికి పదేళ్ల ముందు వివాహం అయింది. ఇద్దరు కుమారులు మెఘా చైతన్య, నందన్ ఉన్నారు. వెంకటరమణ దంపతులు తరచూ గొడవలు పడేవారు. పలు మార్లు పోలీస్‌స్టేషన్‌లోనూ కౌన్సిలింగ్ ఇచ్చారు. బుధవారం వీరి మధ్య గొడవలు జరిగాయి. దీంతో వెంకటరమణ మనస్థాపానికి లోనై మద్యం మత్తులో ఫ్యానుకు ఉరేసుకొని మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇటుక

బట్టీల తయారీ మానుకోవాలి

- తిమ్మనాయుడుపాలెం గ్రామస్తులు ఆందోళన
- బొగ్గు టిప్పర్ అడ్డగింత

టిప్పర్‌ను అడ్డుకుంటున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-కోట: మండలంలోని తిమ్మనాయుడుపాలెం గ్రామ పరిధిలో నివాస గృహాలు ప్రక్కనే ఇటుక బట్టీల తయారీ మానుకోవాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం ఇటుక బట్టీల వద్ద ఆందోళన చేపట్టారు. అక్కడకు వచ్చిన బొగ్గు టిప్పర్‌ను అడ్డుకున్నారు. వెనువెంటనే బట్టీలు ఖాళీ చేయాలని నిరసన తెలిపారు. ఈ విషయంపై గ్రామస్తులు కొసన శ్రీనివాసులు, కోట వేణుగోపాల్, కొసన వెంకట కృష్ణయ్య, సర్వేపల్లి ప్రభాకర్‌లు మాట్లాడుతూ ఇటుక బట్టీల తయారీతో గత కొన్ని సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. బట్టీలు కాల్చినప్పుడు గాలి ద్వారా పొగ నివాస గృహాలకు రావడంతో నానా రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు చదువుకునే పాఠశాలకు పది మీటర్ల దూరంలో ఇటుక బట్టి తయారు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు స్పందించి ఇటుక బట్టీలు తయారీని నివాస గృహాలకు దూరంగా చేసేట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

నేత్రవైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-నగరి: కంటివైద్య చికిత్సను ఉచితంగా అందించడానికి మంత్రి ఆర్కేరోజా చారిటబుల్ ట్రస్టు, శంకరనేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ క్యాంప్‌లో రెండు రోజులకు 300 మందికి వైద్య సిబ్బంది చికిత్స అందించారు. వీరిలో కంటి పొర కారణంగా చూపు మందగించిన 60 మందిని ఎస్‌మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా మైక్రో స్కోపిక్ స్మాల్ ఇన్‌సిషన్ అనే నవీన పద్ధతిలో ఆపరేషన్ చేయడానికి ఎంపిక చేశారు. వీరికి ఈ నెల 8వ తేదీన ఆపరేషన్ చేయనున్నట్లు శంకర నేత్రాలయ ప్రతినిధి అరుల్‌కుమార్ తెలిపారు. చికిత్స నిమిత్తం కార్యాలయం వద్దవున్న వారికి భోజన సౌకర్యం కల్పించారు.

హోరెత్తిన అఖండ శోభాయాత్ర

శోభయాత్రలో ప్రముఖులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో అఖండ శివనామ స్మరణ పారాయణం చేసేందుకు స్థానిక జానపద, భజన బృందాలకు అవకాశం కల్పించాలని కోరుతూ కళాకారులు కదం తొక్కారు. జానపద వృత్తి కళాకారుల సంఘం, అన్నమయ్య కళాక్షేత్రం(తిరుపతి) ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి వేలాదిగా విచ్చేసిన జానపద వృత్తి కళాకారులు స్వర్ణముఖి నది తీరం నుంచి ముక్కంటి పాదాల చెంతకు గురువారం శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం త్రినేత్ర అతిథి గృహం వద్ద బహిరంగ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సనాతన సమ ధర్మాన్ని స్థానికంగా ఉన్న జానపద, భజన బృంద కళాకారులు క్షేత్రస్థాయిలో చాటి చెబుతున్నారని తెలిపారు. మూడు జిల్లాల్లో సుమారు 2లక్షలకు పైగా జానపద, భజన బృందాలున్నాయనీ, అయితే టీటీడీ తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి కళాకారులకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు దక్కడం లేదని వాపోయారు. పల్లెల్లో ప్రాచీన కళలు అంతరిచిపోయే ప్రమాదం కూడా ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ ఆలయాల్లో నిత్య అఖండ పారాయణం జరుగుతోందనీ, రూ.100కోట్లు వార్షికాదాయం పొందుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో అఖండ పారాయణం జరగకపోవడం విచారకమన్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ స్పందించి ప్రాచీన సాంస్కృతిక కళలకు తిరిగి జీవం పొసేందుకు, హిందూ ధర్మాన్ని కాపాడేందుకు సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సంక్రాంతి అనంతరం అఖండ శివనామస్మరణలు : ఆలయ ఛైర్మన్

ఈ ఏడాది సంక్రాంతి పర్వదినం అనంతరం శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్థానిక జానపద, భజన కళాకారులకు అఖండ శివనామ స్మరణ పారాయణం చేసేందుకు అవకాశం కల్పిస్తామని ఆ ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు హామీ ఇచ్చారు. జానపద వృత్తి కళాకారుల శోభాయాత్ర, బహిరంగ సభకు అంజూరు శ్రీనివాసులు అతిథిగా హాజరయ్యారు. అఖండ శివనామ స్మరణ పారాయణంలో పాల్గొనే కళాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. శ్రీపాదచాయ మఠాధిపతి శ్రీపతిస్వామి, కాశీనాయన ఆశ్రమం పీఠాధిపతి ఆంజనేయులు స్వామి, జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి, తిరుపతి జిల్లా కన్వీనర్ సంక్రాంతి వెంకటయ్య, కార్యదర్శి గెడి.వేణు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి రవికుమార్, రాజేంద్ర నాయుడు, వెంకటరమణ, నాగరాజు, శంకర స్వామి, వెంకయ్య, విక్రమ్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ పేషంట్లకు మందుల వితరణ


మందులు వితరణ చేస్తున్న దాతలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్విమ్స్‌లో డయాలసిస్ పేషంట్లకు దాతలు మందులు వితరణ చేశారు. గురువారం డైరెక్టర్ కార్యాలయంలో స్విమ్స్ నెఫ్రాలజి విభాగంలో డయాలసిస్ చేసుకొంటున్న పేషంట్లకు రూ.20,000/- విలువైన మందులను డాలర్స్ గ్రూప్స్ అధినేత చమరపాకు దివాకర్ తరపున ఎ.పి.స్టేట్ కిడ్నీ పేషంట్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటరామయ్య స్విమ్స్ ఉపకులపతి ఆర్.వి.కుమార్ చేతికి అందజేసినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. మందులు అందజేసిన వారికి ఉపకుపతి అభినందనలు తెలిపారు. పేద రోగుల కొరకు ఇటువంటి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ డయాలసిస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.డి.నాగరాజు, కె.భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

Chief Court
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP NO. 3455 OF 2022

1. P. Suguna
2. Puligunda Ramesh Naidu ...Petitioners

Vs

1. Y. Raja Sekhar ...1st Respondent
2. United India Insurance, Co, Ltd .....2nd Respondent

TO
Y. Raja Sekhar,
S/o Y. Krishna Reddy,
D.No. 14-87, Old Pet Bazaar Street,
Chandragiri, Chittoor, PIN-517101. ....1st Respondent

Take notice, that the above case is posted to 08.02.2024 at 10.30am before the Hon'ble Chief Judge of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without Fail or otherwise the matter will be decided in your absence.

Sd L. MOHAN RAO
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner